## గ్రామీణ మహిళలను జాగృతం చేస్తూ..



అయ్యో పొద్దు పోయి పండుకున్నమీదే.. లే రేడియోకు టైమైంది, అమ్మా అట్టి నీ పనులు ముగించుకుని రావే.. రేడియో సుద్దులు షురూ అయినవి... సాయంత్రం అయిందంటే చాలు. జహీరాబాద్ ప్రాంతంలోని చాలా ఇళ్లల్లో నెలకొనే హడావుడే ఇది. 'సంఘం రేడియో' వినడానికి ఇంట్లోనివాళ్లంతా రేడియో చుట్టూ చేరిపోతారు. జహీరాబాద్ మండల పరిధిలోని పస్తాపూర్‌లో దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఆధ్వర్యంలో 2008లో ఇది. స్థానిక అంశాలతో, స్థానికులకు ఉపయోగపడేలా దీన్ని తీర్చిదిద్దారు. దీన్ని జనరల్ నర్సమ్మ, రేడియో నర్సమ్మ నడిపిస్తున్నారు. వాళ్ళు చదివింది పదో తరగతే! పైగా 16 ఏళ్లుగా విజయవంతంగా ఉన్నారు. 'మా ఊరి రేడియో.. మన కోసమే రేడియో' నినాదంతో సాగుతున్న 'సంఘం'... ఏడాదంతా నడుస్తుంది. రోజు రాత్రి 79 గంటల సమయాల్లో 90,4 ఫ్రీక్వెన్సీలో 50 వరకు ప్రసారాలు అంది స్తోంది. దాదాపు 200లకు పైగా గ్రామాలకు ఈ సేవలు అందుతున్నాయి. రేడియోలో ప్రసారమయ్యే కార్యక్రమాల్లో స్థానికతకే పెద్దపేట 15 మంది మహిళలు. ఆయా గ్రామాల్లో పర్యటిస్తారు. చాలాకాలంగా వ్యవసాయం చేస్తున్న రైతుల అనుభవాలు, గ్రామీణుల జీవన స్థితిగతులు, పండుగలు, పర్వదినాలు, సేంద్రీయ సాగు, చిరుధాన్యాల రక్షణ, నాటి సంప్రదాయాలు... ఇలా ఎన్నో వస్తువులను అందరికీ అర్థమయ్యేలా తెలంగాణ యాసలోనే ప్రసారం చేస్తున్నారు. అక్క మనం కలిసి పోదామే, మన పంటలకు, పెంట ఎరువు ఏద్దాం. భూమిని బతికించుకుందాం. పత్తి పంట మనకొద్దు, మన పంటలే మనకు ముద్దు లాంటి పాటలతో అవగాహన కల్పిస్తారు. ఇందుకుగానూ ప్రతిష్టాత్మక మంథాన్ అవార్డుని అందుకున్నారమహిళల కోసం, మహిళలు రేడియోగా గుర్తింపు పొందింది. గ్రామీణ మహిళలు, రైతులను జాగృతం చేస్తున్నందుకు మన్ననలూ పొందింది. కాబట్టే, కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలే కాదు, విదేశీ ప్రతినిధులూ దీన్ని సందడి చేస్తారు. ❐

## సేంద్రియ సేద్యంతో ఎన్నో పురస్కారాలు




పల్లె వాతావరణం ఆస్వాదించాలి.. సొంత పొలం ఉండాలి.. అందులో ప్రకృతి సేద్యంతో పండిన ఆహారం తినాలి. ఈ కోరికలే వ్యవసాయం అంటే తెలియని ఆవిడతో... రాళ్లు, ముళ్లతో కూడిన నేలలో రతనాల పంట పండించేలా చేశాయి. 'విశ్వమాత ఫామ్స్' పేరుతో సేంద్రియ సేద్యంలో అవార్డులెన్నో అందుకున్న ఆమె గుళ్లపల్లి సుజాత. ఇష్టంతో పనిచేస్తే ఏది కష్టంగా అనిపించదు. అందుకే, వ్యవసాయం కొత్త అయినా, కష్టనష్టాలెన్నో ఎదురైనా... అవి పెద్దవిగా అనిపించలేదు.

మాది ఒంగోలు. మా కోటేశ్వరరావు.... మెరైన్ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి పదవీ విరమణ తీసుకున్నారు. ఆయన ఉద్యోగరీత్యా మేం కొన్నాళ్లు చెన్నైలో ఉన్నాం. నేను డిగ్రీ చేశా. మా అమ్మ హోం సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ చేశారు. ఆవిడ ఎప్పుడూ పోషకాహారం గురించి మాట్లాడటం ఇంట్లో అందరికీ దానిపై అవగాహన. ఉండేది. కానీ, ఇప్పుడేమో పంటల సాగుకి రసాయనాలు విరివిగా వాడుతున్నారు. అవి జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణం అవుతున్నాయి. వాటికి దూరంగా ఉండటానికే సొంతంగా సేంద్రియ సాగు చేయాలనుకున్నా...

**ఇల్లు అమ్మి భూమి కొని ! ..** సొంతంగా వ్యవసాయం చేయడానికి కనీసం బడికరాల భూమైనా ఉండాలని భావించా, చేతిలో రూ.పది లక్షలు పట్టుకొని వెతుకులాట ప్రారంభించా. మా నాన్న పశువైద్యాధికారి. ఆయన స్నేహితుడి ద్వారా నీటి వనరులు తక్కువగా ఉండే పశ్చిమ ప్రకాశంలో పెద్దరికట్ల గ్రామంలో ఉన్నట్లు తెలిసింది. కానీ వాళ్లేమో ఎకరాలు అమ్ముతానన్నారు. మా వద్ద అంత డబ్బు లేదు. దీనితో ఒంగోలులోని మా అత్తమామల ఇంటిని విక్రయించాం. దాంతో ఆ పొలం కొనుగోలు చేశాం. పెద్ద పెద్ద బండరాళ్లు, ముళ్ల పొదలతో నిండిన ఆ భూమిని సాగులోకి తేవడానికి ఏడాది. పట్టింది. కరెంటు సౌకర్యం లేకపోవడంతో పౌర విద్యుత్తు తో నడిచే మోటారుని ఏర్పాటు చేసుకున్నాం. కానీ నాకేమో ప్రకృతి సేద్యం అవగాహన లేదు. ఏం చేయాలో ఆలోచిస్తున్న సమయంలోనే విజయవాడలో నోఫా (నేచురల్ ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్) సదస్సు జరుగుతున్నట్లు తెలిసి అక్కడే వెళ్లి సుభాష్ పాలేకర్ రాసిన 'వాచకం' తెలుగు అనువాద పుస్తకాలు కొన్నా అదే నన్ను ముందుకు తెచ్చింది. ఆపై చెన్నైలోని అన్నా యూనివర్సిటీ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ విభాగం నిర్వహించిన దేశీ సీడ్స్ ఎజిబిషన్‌లో, విత్తనాలు కొనుగోలు చేసి 2014 ఖరీఫ్ పంటల సాగు మొదలు పెట్టింది. మా ఫామ్‌లో భవిష్యత్తులో వాహనంలో తిరగడానికి వీలుగా ఉండాలని కంచె తర్వాత కొంత స్థలం పని శ్రీగళుడు, టేకు, ఎత్తడంచలనం లాంటి మొక్కలు పెంచాం. ఆపై 15 ఎకరాల్లో అరటి, నేరేడు, దానిమ్మ వంటి వాటితోపాటు చిరుధాన్యాలనూ అంతర పంటలుగా వేశా. ఇవన్నీ ద్రవ, ఘన జీవామృతం, ఆవు పేడ, బెల్లం, గోమూత్రం, వేప మందు... వాటిని ఉపయోగించి సాగు చేస్తున్న తర్వాత కాలంలో విత్తనాలనూ ప్రత్యేక శిక్షణలో భద్రపరచడం ఆరంభించా, వినియోగిస్తున్నా. ఇక మా పొలంలో మట్టి, నీళ్ల, విత్తనాలు, పంట ఉత్పత్తులన్నీ సేంద్రియమే అనే గుర్తింపూ దక్కించుకున్నాం. 2018 నుంచి మూడు



పరీక్షించారు. ఆ తర్వాతే సేంద్రియ ఉత్పత్తులకు ఇచ్చే ఎన్పీపీ (నేషనల్ ప్రోగ్రాం ఫర్ ఆర్గానిక్ ప్రొడక్షన్) సర్టిఫికెట్ తీసుకున్నాం.

**దేశ వ్యాప్తంగా అమ్మకాలు ..** తొలి ఏడాది ఉత్పత్తులను అమ్మడానికి కొంచెం ఇబ్బందులు ఎదురయ్యాయి. మా సాగు విభజనలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్) అధికారులు రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) తరపున వివిధ సదస్సులు, ప్రభుత్వ కార్యక్రమాల్లో స్టాల్స్ ఏర్పాటుచేసే అవకాశం కల్పించారు. విశ్వమాత ఫామ్స్ పేరుతో దేశ విదేశాల్లో మా ఉత్పత్తులను అమ్ముతున్నాం. ప్రస్తుతం చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, ముంబయి, ఢిల్లీల్లో మాకు ఖాతా దారులు ఉన్నారు. ప్రస్తుతం మా ఫామ్ పక్కనే మరో 15 ఎకరాలు కౌలుకు తీసుకొని 47 ఎకరాల్లో తొమ్మిది ఆవులతో ప్రకృతి సేద్యం చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోపాటు, రైతునేస్తం, ముప్పవరపు ఫౌండేషన్ల నుంచీ ఉత్తమ రైతు అవార్డు దప్పించుకున్నా. 2001లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు 'బయోడైవర్సిటీ కన్జర్వర్ అవార్డు'తో పాటు మరెన్నో పురస్కారాలు అందుకుంది. ❐

## చిన్న వయసులో ముడతలా?



వయసు పెరిగే కొద్దీ చర్మం ముడతలు పడడం సహజమే! అయితే కొంతమందికి చిన్న వయసులో ఉండగానే ముఖంపై ముడతలు, గీతలు కనిపిస్తాయి. మరీ ముఖ్యంగా ముదుటి మీద కనిపించే గీతల కారణంగా చాలామంది ఫీలవుతుంటారు. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాల్సిందే. సౌందర్య నిపుణులు



**కారణాలేమిటి?** సాధారణంగా వయసు పెరిగే కొద్దీ చర్మం పొడిబారి మృదుత్వాన్ని కోల్పోతుంది. ఈ ప్రభావంతో నుదుటిపై సన్నని గీతలు ఏర్పడటంతో పాటు కళ్ల చుట్టూ ఉంటే చర్మం ముడుచుకుపోతుంది. అయితే కొంతమందికి చిన్న వయసులోనే నుదుటిపై గీతలు, ముడతలు కనిపిస్తాయి. వాటిని ప్రైమెజట్వార్ రింజెల్స్ అంటారు.

♦ బాగా తెల్లగా ఉన్న వారిలో, చర్మం పల్చగా ఉన్న వారిలో ఇవి చిన్న వయసులోనే మొదలవుతున్నాయని సౌందర్య నిపుణులు. ♦ ఎండలో ఎక్కువగా తిరిగే వారిలో, కొందరిలో వంశపారంపర్యంగానూ ఈ సమస్యలు ఎదురవుతాయట ఇక చాలామంది చీటికీ మాటికీ నుదురు చిట్లిస్తుండడం. అదే పనిగా కనుబొమ్మల్ని పైకి మగచేయడం కూడా జరుగుతుంది.. అలాంటివారి ఇవి పిన్నలోనే వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

♦ అలాగే పొడి చర్మతత్వం ఉన్న వారు, సౌందర్య సాధనాల్లో తరచుగా బ్లీచ్ వాడే వారిలో ఈ సమస్య ఎక్కువగా తలెత్తుతుంది.

**. సహజ చిట్కాలతో..** ఈ సమస్యకు కొన్ని చికిత్సలు అందుబాటులో ఉండే చిట్కా, పలు సహజ సిద్ధ మైన వాటిని పాటించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు తలెత్తకుండా దీన్ని నివారించుకోవచ్చంటున్నారు.



సౌందర్య నిపుణులు,

**తగినన్ని నీళ్లు తాగాలి...** శరీరానికి సరిపడా నీటిని తీసుకోకపోతే చర్మం పొడిబారే ప్రమాదముంది. ఫలితంగా నుదుటి మీద పెద్ద పెద్ద గీతాలు, ముడతలు ఏర్పడతాయి. దీంతో పిన్న వయసులోనే వయసు మళ్లిన వారిలా కనిపిస్తారు. ఈ సమస్య లేకుండా ఉండాలంటే తగినన్ని నీళ్ల తాగాలి. అలాగే వర్కవుట్లు చేసేవారు త్వరగా డీహైడ్రేషన్ బారిన పడే అవకాశం ఉంది కాబట్టి అలాంటి వారు మరింత ఎక్కువగా నీళ్ల తాగాలి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు, నిమ్మరసం, ఇతర పండ్ల రసాలను కూడా తీసుకోవచ్చు.

**బయటికి మళ్లే ముందు...** చర్మంపై ఎండ ఎక్కువగా పడితే కొలాజెన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఫలితంగా నుదుటి మీద చర్మం కమిలిపోయి నల్లగా మారుతుంది. దీంతో ముడతలు ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకే ఎండలోకి వెళ్లే ముందు తప్పనిసరిగా సన్‌స్క్రీన్ లోషన్ అప్లై చేసుకోవాలి. ఇక కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి సూర్యర్మలోని అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని సంరక్షిస్తాయి. అంతేకాదు.. నుదుటి మీద ముడతలు కనిపించకుండా ఉన్నాయి. అందుకే కలబందతో చేసిన ప్యాక్స్ వేసుకోవడం మంచిది.

**ఒత్తిడికి దూరంగా ..** విపరీతమైన ఆందోళన, ఒత్తిడి వల్ల కూడా నుదుటిపై ముడతల సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. అందుకే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో పెట్టుకోవచ్చు. ఈ విధంగా యోగా, మెడిటేషన్, వర్కవుట్లను రోజూ సాధన చేయాలి. సంపూర్ణ పోషకాహారం తీసుకోవడంతో పాటు రోజూ ఏడెని మిదిగంటలు ఎలాంటి అంతరాయం లేకుండా నిద్ర పోవాలి. ❐

## పిల్లల్లో స్వతంత్రత..



ఉమ్మడి కుటుంబాల్లో పిల్లల పెంపకం సులభంగా ఉండేది. ఒకరు కాకపోతే ఒకరైనా పిల్లలకు మంచిచెడులు చెప్పేవారు. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలే వాళ్లకు మొదటి గురువులు యోగక్షేమాలు చూసేవారు. కానీ డిజిటల్ యుగంలో ఈ ట్రడ్ మారిపోయింది..

**ఏఐ కృత్రిమ మేధ:** పేరెంటింగ్‌లోనూ కృత్రిమ మేధ జోక్యం పెరిగింది. ఇప్పటి తల్లిదండ్రులు ఏఐని ఉపయోగించే... పిల్లల చదువులూ, రోజువారీ కార్యక్రమాలన్నీ పర్యవేక్షిస్తున్నారట.

**ఎఫ్ఎఫ్ఎస్...(సహజ పరిణామాల పద్ధతి)** పిల్లలు తమ చర్యలకు తామే బాధ్యత వహించడం ఉదాహరణకు పడిపోవడానికి వీలుగా ఉన్న స్థలంలో వాళ్ల నడిచి పడిపోతే... నీదేం తప్పులేదు. ఆ స్థలానిదే తప్పంటూ దాన్ని కొట్టి పిల్లల్ని ఊరించేవాళ్లు. దాంతో పిల్లాడు ఏడుపు ఆపేవాడు. కానీ ఎస్ఏఎఫ్కా పేరెంటింగ్ విధానంలో దీనికి ఆస్కారం లేదు. పడతాను అని తెలిసి నడిచాడు కాబట్టి ఆ చిన్నారిదే బాధ్యత. దీన్ని అనుభవపూర్వకంగా వాడు తెలుసుకోవాల్సిందే. ఇది పిల్లల్లో స్వతంత్రత, బాధ్యత భావాల్ని

అంతేకాదు. పిల్లల శక్తిసామర్థ్యాలనూ ఇది అంచనా వేస్తోంది పిల్లల వయసును బట్టి, వాళ్లతో తల్లిదండ్రులు ఏవిదంగా ప్రవర్తించాలి లాంటి ఇంటరాక్టివ్ పాఠాలన్నీ బోదించేస్తుంది.

## గ్రీన్ టీ ఇలా చేద్దాం

టీఇష్టపడని వాళ్లు చాలా తక్కువ అంటే చలికాలంలో మళ్లీ మళ్లీ తాగుతారు. అయితే మామూలు చాయ్ కంటే గ్రీన్ టీ మరీ మంచిది. దానికి అల్లం లాంటివి జోడించారంటే. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.



★ టీలో కాస్త దాల్చినచెక్క వేస్తే మంచి వాసన, గ్రీన్ అదనపు రుచి వస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయి క్రమబద్ధం అవుతుంది.

★ తాజా అల్లం ముక్కలు లేదా శొంఠిపొడి ఛాయ్ వేయడం వల్ల మందులు పని చేస్తాయి. దీని వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. శ్వాస ఇబ్బందులు తలెత్తవు. వంతులు, వికారం లాంటివి తగ్గుతాయి.

★ గ్రీన్ టీలో కాస్త పసుపు జోడిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో చేరిన సూక్ష్మ క్రిములు నశిస్తాయి. ★లవంగాలతో ఘాటైన రుచి పరిమళాలు జతచేరతాయి. వీటిలోనియాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ మైక్రోబియల్ గుణాలు దగ్గు, జలుబు లాంటి సాధారణ అనారోగ్యాలను దూరం చేస్తుంది. ★ఇలాచీ పొడి వేస్తే.. ఆ పరిమళం కొత్త ఉత్సాహాన్నిస్తుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. మిరియాల పొడి కూడా అంతే. ❐

## ఐదు రొట్టెలు ఒకేసారి..

మెత్తగా పొరలు పొరలుగా ఉండే చపాతీలు బంగాళదుంప కూరతో తింటే ఎంత రుచిగా ఉంటాయో కదూ! కానీ చేయాలంటే మాత్రం చాలానే కష్టపడాలి. ఇంత శ్రమ లేకుండా ఐదారు రొట్టెలు ఒకేసారి చేస్తే సూపర్‌గా ఉంటుంది. ఆ ఊహను అలా వదిలేయలేదామె. దాన్ని ఎంచక్కా నిజం చేసి చూపించింది. ఎలాగంటారా.. మనమంతా పిండిని చిన్న చిన్న భాగాలుగా తీసుకుని.. ఒక్కో దాన్ని చపాతీగా ఒత్తుకుంటాం కదా! అందుకు



ఐదు భాగాలను అరచేత్తో కాస్త ఒత్తి. ఒకదాని మీద ఇంకొకటి చొప్పున పేర్చిందామె. ప్రతి దాని మధ్యలో కాస్త పొడిపిండి. చల్లి. రోల్ చేసింది. అంతే.. ఐదు రొట్టెలు ఒక్కసారితో పూర్తయి పోయాయి. పొడిపిండి వల్ల ఒకదానికొకటి అంటుకోలేదు. ఆహా ఏం తెలివి! అనకుండా ఉండలేం కదూ! 'హ్యాక్ " ఇట్ విల్ మేఘ' పేరుతో ఇన్‌స్టాలో పోస్టయిన ఈ వీడియో వైరలైంది. దీనికి ఇప్పటిదాకా 70 లక్షల వ్యూస్, పైగా లైక్స్ వచ్చాయి. ❐

## అసూయతో పతనం

ఆధ్యాత్మికం

ధృతరాష్ట్రుని అర్ధాంగి గాంధారి.. పాండురాజు సతీమణి కుంతీదేవి కన్నా ముందే గర్భం దాల్చింది. కానీ కుంతీదేవే తొలుత ధర్మరాజుకు జన్మనిచ్చింది. కురువంశ పరంపరలో పాండురాజుకు ప్రథమ సంతానంగా ధర్మస్వరూపుడైన కుమారుడు జన్మించటంతో.. ఆ శుభవార్త హస్తినాపురమంతా వ్యాపించింది. ఆ సంగతి గాంధారి అంతఃపురానికి కూడా చేరింది. ఆమె అసూయతో రగిలిపోయింది. ధర్మరాజుకే భవిష్యత్తులో సామ్రాజ్యపగ్గాలు అప్పజెబుతారని ఈర్ష్య చెందింది. తట్టుకోలేక నిండుగర్భాన్ని విచ్చినం చేసుకుంది. అది తెలిసిన వ్యాస మహర్షి తక్షణం అంతః పురానికి చేరుకున్నాడు. మాంసపు ముద్దను నూటొక్క, ముక్కలుగా చేసి, నేతి కుండల్లో పెట్టించాడు. తదనంతరం వాటి నుంచే నూరుగురు కొడుకులు, ఒక కూతురు జన్మించారు. అపురూప మైన ఆ దృశ్య ప్రపంచాన్ని దర్శించుకునే భాగ్యాన్ని త్యాగం చేసి, అంధుడైన భర్త కోసం జీవితాంతం కళ్లకు గంతలు కట్టుకుంది.



గాంధారి సాక్షాత్తూ శ్రీకృష్ణ భగవానుడినే శపించగలిగిన ఆధ్యాత్మిక సాధకురాలు ఆమె కానీ అసూయతో రగిలినందువల్ల తన పారమార్థిక శక్తినంతా కోల్పోయింది. కుల నాశకులైన కుమారులకు జన్మనిచ్చింది. అందుకే.. కురుక్షేత్ర సంగ్రామానికి కౌరవులలో, కృష్ణపరమాత్ముడో కారణం కాదు, నిండు చూలాలుగా ఉన్నప్పుడు గాంధారికి కలిగిన అసూయ, మనోవికారాలే అందుకు దారితీశాయి. అంటారు పండితులు. ❐

## ఇంటి తోటలో లెట్యూస్ !

కత్తిరిస్తే చిగురిస్తాయి. .. కుండీల్లో పెంచాలనుకునేవారు...

లెట్యూస్.. ఈ మధ్య కాలంలో బాగా వినిపిస్తోన్న ఆకుకూర. విదేశాల్లో బాగా పాపులర్ అయిన దీన్ని మన దగ్గరా సులువుగా పెంచుకోవచ్చు. సలాడ్లు, శాండ్‌విచ్‌లు, గ్రిల్డ్ ఐటెమ్స్‌తోపాటు.. వినియోగించొచ్చు. అదెలాగో తెలుసుకుందామా !

క్యాబేజీని పోలిన ఆకులతో ఆకుపచ్చ, ముదురాకుపచ్చ, బర్గండీ వంటి పలు రంగుల్లో కనిపిస్తుంది. లెట్యూస్. ఇది ఆస్తరేసి కుటుంబానికి చెందిన ఆకుకూర. వేగంగా పెరిగే లక్షణం ఇది సుమారు 1240 అంత ఎత్తు ఎదుగుతుంది. దీనికి తెలుపు, పసుపు వర్ణంలో చిన్న చిన్న పూలు వస్తాయి. ఈ ఆకుకూరలో పోషక ఔషధ విలువలు ఎక్కువ. మొదట్లో లెట్యూస్ని కేవలం నూనె గింజల్ని ఉత్పత్తి చేయడానికి పెంచేవారట. తర్వాత కాలంలో గ్రీకులు, రోమన్లు వంటకాల్లో వినియోగించడం ప్రాచుర్యంలోకి వచ్చింది. మనదేశ వాతావరణంలో కాస్త వేడి ఎక్కువే దాన్ని తట్టుకునే రకాలైన బటర్హెడ్, రోమైన్... వంటి రకాలను ఎంచుకుంటే మేలు.. దీన్ని చల్లటి ప్రదేశంలోనే కాదు... షేడెడ్ గార్డెన్లూ, బాల్కనీల్లోనూ పెంచుకోవచ్చు. అయితే, కాసేపైనా నేరుగా సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి.



సారవంతమైన పొడి మట్టిని ఎంచుకోవాలి. విత్తనాలను అంగుళం దూరంలో చల్లుకోవాలి. తేమ తగ్గకుండా రోజూ ఉదయాన్నే నీళ్ల పోయాలి. ఇవి మొలకెత్తడానికి ఏడు నుంచి పదిరోజులు పడుతుంది. వీటిని కావలసినంత వరకు కత్తిరించుకుని వాడుకోవచ్చు. మళ్లీ చిగురిస్తాయి. అయితే, ఈ ఆకుకూరకు పేనుబంక, కత్తెర పురుగు పడతాయి. వీటిని అరికట్టాలంటే... ఆ ఆకుల్ని తీసి పారేయాలి. లేదా వంటసోడా కలిపిన నీళ్ళో, వేపనూనెనో పిచికారీ చేస్తే సరి. ఆరోగ్యంగా ఎదుగుతాయి. ❐

## పాకుతూ ఫిట్‌గా మారిపోదాం !

కండరాల దృఢత్వానికి, కొవ్వు కరిగించుకొని చక్కటి శరీరాకృతిని సొంతం చేసుకునే వివిధ రకాల వ్యాయామాలు చేస్తారు. అయితే వీటి ద్వారా శరీరానికి వ్యాయామం అందుతుందా? లేదా? అని మీరెప్పుడైనా ఆలోచించారా? ఇలాంటి ఫలితాన్ని అందించేదే



క్రాలింగ్! పసిపిల్లల్లా నేలపై పాకుతూ చేసే వ్యాయామమిది! మరి, దీనివల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

**కండరాలు దృఢంగా...** పాకడం ద్వారా కాళ్లు, చేతులు, నడుము.. ఇలా శరీరంలోని ప్రధాన భాగాలన్నీ కదులుతాయి. కండరాలు మరింత దృఢంగా మారతాయంటున్నారు నిపుణులు. అలాగే వెన్నునొప్పి కూడా తగ్గుముఖం పడుతుందంటున్నారు. అంతేకాదు.. మనం తీసుకునే ఆహారంలోని పోషకాలన్నీ శరీరం గ్రహించేలా చేయడంలోనూ ఈ వ్యాయామం ముఖ్య పాత్ర పోషిస్తుంది!

**ఆ సమస్యలకు దూరం...** సాధారణంగా వయసు పెరిగే కొద్దీ శరీరంలోని రోగనిరోధక శక్తి తగ్గుముఖం పడుతుంది. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే రోజువారీ వ్యాయామంలో భాగంగా కాసేపు పాకడాన్ని కూడా సాధన చేస్తే ఇమ్యూనిటీ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. ఈ వ్యాయామం వల్ల ఎముకలు, కీళ్లకు సంబంధించిన సమస్యలూ తగ్గుముఖం పడతాయట.

**తీరైన ఆకృతి కూడా. ..** పాకేటప్పుడు రాళ్లు, చేతులు, నడుము, తొడలు ఇలా ప్రతి భాగానికి వ్యాయామం అందుతుంది. కాబట్టి ఆయా భాగాల వద్ద కండరాల సామర్థం మెరుగు పడడంతో పాటు అవి తీరైన ఆకృతిలోకొస్తాయి. నుండి ఇటు చేసుకోవచ్చన్నమాట చక్కటి శరీరాకృతిని సొంతం చేసుకోవచ్చన్నమాట.



**ప్రయోజనాలెన్నో....**

❖ క్రాలింగ్ చేయడం ద్వారా ఆటల్లో కూడా బాగా రాణించచ్చంటున్నారు నిపుణులు

❖ తరచూ ఈ వ్యాయామం చేయడం వల్ల భుజాలపై ఒత్తిడి పడుతుంది. ఫలితంగా అవి ధృడమై బరువు మోసే సామర్థం పెరుగుతుందంటున్నారు నిపుణులు

❖ క్రాబింగ్ ద్వారా శరీరంలో అదనపు క్యాలరీలను కూడా సులభంగా కరిగించుకోవచ్చంటున్నారు నిపుణులు.

❖ రోజువారీ పనుల కారణంగా మనం ఎదుర్కొనే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఈ వ్యాయామ చక్కటి మార్గం అంటున్నారు నిపుణులు, అలాగే మన శరీరంలోని నాడీ వ్యవస్థను. కూడా ఇది ప్రభావితం చేసి ఎప్పుడూ ఉత్సాహంగా ఉండేలా చేస్తుందని చెబుతున్నారు.సాధారణంగా పాకడం అనగానే నెలల వయసున్న పిల్లలే గుర్తిస్తారు. అయితే ఈ వ్యాయామంలో భాగంగా చిన్న పిల్లల్లాగే కాకుండా.. వివిధ రకాలుగా పాకుతూ మన ఫిటేషను పెంచుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ శరీరాన్ని పూర్తిగా నేలకు ఆనించి పాకడు, చేతులు కాళ్లను మాత్రమే నేలకు అనించి జంతువులు, నడవడం, చేతులు కాళ్లను నేలకు ఆనించి. వాటిపై బరువు మోపుతూ వెల్లకిలా పడుకున్న నడవడం.. ఇలా క్రాలింగ్ వ్యాయామాల్లో చాలా రకాలే ఉన్నాయి. ఇలా రోజుకో భంగిమ చొప్పున పది నిమిషాల పాటు చేస్తే చక్కటి ఫలితాలు సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. అయితే ఏవైనా ఆరోగ్య సమస్యలున్న వారు, గర్భిణులు ఈ తరహా వ్యాయామాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ❐

